ప్రతి ఆడదానికి లేనిపోని మచ్చలు పులిమే అతనికి, తన భార్యకు ఓ రాత్రి ఎదురయిన అనుభవం తెలిస్తే...!?

# భర్తచాటు భార్యామణి

మున్నంగి శ్రీనివాస్

అప్పుడే వర్షం తగ్గి మారు మంచి నీళ్ళు ఒక్కొక్కటే ముత్యాల్లా రాలుతున్నాయి. మబ్బుల పరదాల నుండి మెల్ల మెల్లగా చందమామ ఆనందంగా లోకాన్ని తిలకిస్తున్నాడు. ముంగిటి పొదరింటిపై ముడుచుకున్న మల్లెలు విరబూసి సువాసనలు వెదజల్లుతున్నాయి. వల్లనిగాలి ప్రకృతికి వింజామరలు వీస్తున్నది.

అబ్బ ఇప్పటివరకు ఈ వర్షం కురవడం, కరెంటు పోవడం లోపల ఖైదీలా తాను ముడుచుకొని కూర్చొనడం నరకంలా అనిపించింది రవీంద్రకి. లేచి దొడ్డి తలుపు గడి తీసాడు. మట్టూ వాతావరణం చూసాక పందిరి కింద మంచం వేసుకుంటే అన్న ఆలోచన రాగానే వెంటనే అమలు పరిచాడు. జేబులోంచి అగ్గిపెట్టె, సిగరెట్ తీసి వెలిగించాడు. గుండెల నిండా పొగ పీల్చి మెల్లగా ఉంగరాల ఉంగరాలుగా వదులుతున్నాడు. అంతలో టకటకమని వీధి తలుపు ఎవ్వరో కొడుతున్న శబ్దం వినిపించేసరికి ఉలిక్కిపడి పీల్చిన పొగ మింగేసరికి దగ్గు వచ్చింది. వాచీ వంక చూసాడు పదిన్నర. ఈ సమయంలో ఈ బ్రహ్మచారి ఇంటికి అని అనుకుంటూ అగ్గిపెట్టె తీసి వెలిగించి తలుపు గడియ తీసాడు.

ఎదురుగా ఓ యువతి. ఆమె చేతిలో ఇనప్పెట్టె. వెన్నెల్లో విరబూసిన పారిజాతంలా వుంది. తూనీగలా రెప్పలు రెపరెపలాడుతున్నాయి భయంగా. వానకు తడిసిన చీరలో ఆమె మైనంలా కుదించుకుపోయింది.

చేతిలోని అగ్గిపుల్ల నిప్పు వేళ్ళకు తగిలేసరికి "అబ్బ" అంటు వాస్తవంలోకి వచ్చాడు.

ఆమె మాట్లాడకుండా వణుకుతూ చుట్టూ చూస్తున్నది.

రవీంద్ర మెల్లగా "మీరు" అని ఆగిపోయాడు.

ఆమె మూడుసార్లు గుటకలు మింగి "నా పేరు నిఖిల. నన్ను అడ్రసు ఇచ్చి బస్సు ఎక్కించారు. వర్షం రావడం వల్ల బస్సు వచ్చేసరికి ఈ సమయం పట్టింది. చీకట్లో ఎటుపోవాలో అర్థంకాక మీ ఇంటి తలుపు తట్టాను" అని ఆమె చేతిలోని అడ్రసు కాగితం రవీంద్ర చేతికి ఇచ్చింది.

ఆమె చేతిలోని అడ్రసు తీసుకుని లాంతరు కాంతిలో చూసాడు. పి. శ్యామ్ సుందర్, విశాలక్ష్మి వీధి, శివుని గుడి ప్రక్కన రెండవ ఇల్లు" అని వుంది. చేతిలో కాగితం మడుస్తూ "ఇక్కడ నుండి ఇంక ఐదు కిలోమీటర్లు వుంటుంది. ప్రస్తుతం ఉన్న ఒక్క బస్సు వెళ్ళిపోయి ఉంటుంది. రిక్షావాళ్ళు ఈ బురదలో రారు కాబట్టి..." అని మిగతా చెప్పడానికి సంకోచంగా చెప్పడం ఆపేశాడు.

నిఖిలా ఏం చెయ్యాలో అర్థంకాక మొహాన్ని పైటతో తుడుచుకుంటూ చుట్టూ చూసింది. అంతా చీకటి.

రవీంద్ర ధైర్యం చేసి "మీకు అభ్యంతరం లేకపోతే ఈ రాత్రికి ఇక్కడే బస చేసి" అని మళ్ళీ ఆగిపోయాడు.

కృతజ్ఞతగా ఆమె రవీంద్ర వంక చూసి సరే నన్నట్లుగా తల ఊపింది.

రవీంద్ర ఆమె చేతిలో పెట్టె తీసుకుని లోపలికి వస్తూ "శ్యామ్ సుందర్ గారు మీ వారా" అన్నాడు.

నిఖిలా రవీంద్రను అనుసరిస్తూ "కాదు ఆయన మా మావగారు. మా ఆయన పేరు" అని ఆగిపోయి సిగ్గుతో ముసి ముసిగా నవ్వింది.

చెప్పడానికి సిగ్గుపడుతున్నది అని తెలుసుకొని టవల్ అందిస్తూ "బాగా తడిసిపోయారు తుడుచుకోండి" అని అందించి ఆమె వెతుకుతూ గమనించి "ఆ ఎదురుగా గోడకు తడిక ఆనించి వుంది అదే ఈ పల్లెలో బాత్‌రూమ్. నేను అక్కడిదాకా లాంతరు తెస్తాను, మీరు బట్టలు మార్చుకుని రండి"

ఆ మాటకు నిఖిలా పెట్టె తాళం చెవి కోసం అంత వెతకింది. ఎక్కడ కనిపించలేదు. ఇప్పుడు ఏం చెయ్యాలి. పోనీ ఈ చీరతోనే వుందాము అంటే బాగా తడిసి పోయింది. చుట్టూ చూసింది. లాంతరు వెలుతురు తప్ప ఏమీ లేదు కనుక. ఏదో ఐడియా వచ్చిన దానిలా టవల్ భుజాన వేసుకొని "పదండి" అని రవీంద్ర వెనుక నడిచింది.

రవీంద్ర బాత్‌రూమ్‌లో లాంతరు పెట్టి చీకటి అయిన తన ఇంటి పరిసరాలు తెలుసు కాబట్టి మెల్లగా వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. మెదడులో ఆలోచనలు కంప్యూటర్ కంటే వేగంగా పరుగుతీస్తున్నాయి. తడిచీరలో ఆమె శరీరం అర్థ నగ్నంగా వుంది. లోపలికి వెళ్ళి బలవంతంగా ఆమె అందాన్ని అనుభవిస్తే అన్న ఆలోచనతో రెండు అడుగులు ముందుకు వేసాడు "ఆమె అరిచి గొడవ చేస్తే " అన్న ఆలోచన రాగానే "ఆమ్మో ఇంక ఏమన్నా వుందా తాను ఈ ఊళ్ళో తలఎత్తుకుని తిరగ గలడా" చెను తిరిగి కుర్చీలో కూర్చున్నాడు. సిగరెట్టు తీసిన నోట్లో పెట్టుకుని అగ్గిపుల్ల వెలిగించాడు.

అంతే ఒక్కసారి ఎదురుగా నిల్చుని వున్న నిఖిలను చూచి నివ్వెర పోయాడు. మల్లె పూవు లాంటి తెల్లని తన టవల్ లో అర్థ నగ్నంగా.

ఆమె గబగబ వచ్చి రవీంద్ర చేతిలో అగ్గిపుల్లని ఆర్పేసి " ఏమనుకోకండి. తాళం చెవి లేక పోవడం వల్ల, వంటి చీర తడిచి పోవడం ఎలాంటి దీపం వెలిగించకండి" అని పక్కకు తిరిగి చేతికి చాప తగలడంతో అది వేసుకుని పడుకుంది.

రవీంద్ర ఆమె ఆ టవల్ నుంచి తిరిగి చూస్తున్న ఆమె వక్షోజాలు ముఖం మీద తడిసిన ఆమె ముంగురులు చూసి షాక్ అయ్యి కొద్ది నిముషాల వరకు తేరుకోలేదు. చుట్టూ వెలుతురు లేకపోయినా ఆ ఒక్క సెకనులో తన కళ్ళు చూసిన ఆమె అందాన్ని రవీంద్ర హృదయం రీటేక్ వేస్తూనే వుంది.

మనస్సు మార్గం కోసం వెతుకుతున్నది. మెల్లగా

కాలు జార్చడం మొదలు పెట్టాడు. కాలికి టవల్ తగిలింది. అంటే ఆమె తనకు ఎంతో దూరం లేదు అని నిర్ధారణకు వచ్చాడు. కుర్చీ నుండి దిగి మెల్ల మెల్లగా జరగడం మొదలు పెట్టాడు. ఇప్పుడు ఆమెకు తనకు సూది మొన వున్నంత దూరమే వున్నట్లు గమనించాడు.

రవీంద్ర ముఖం నుండి చెమట పట్టడం ఆరంభమైంది. శ్వాస అధికం కావస్తుంది. భయంతో శ్వాస అధికంగా బయటకు రాకుండా గుటకలు మింగుతూ చేతిని ఆమెకు తగిలించాలి అని ముని వేళ్ళను ముందుకు పోనిచ్చాడు.

ఏదో గట్టిగా దబేల్ మన్న శబ్దం.

ఉలిక్కిపడి "ఆ" అంటు లేచి కూర్చునబోతున్న నిఖిలను చేతులు తగలడంతో గట్టిగా కేక పెట్టబోతుంటే.

"నేనండి" అని ఆమెను పట్టుకున్నాడు.

శబ్దం అయిన వైపు ఇద్దరు చూసారు. చీకట్లో ఏదో కళ్ళు మెరుస్తున్నాయి. ఇద్దరి గుండె ఒక్క నిముషం ఆగినంత పని అయ్యింది.

ఇంతలో " మ్యావ్" అన్న శబ్దం రాగానే అమ్మయ్య అనుకున్నారు.

ఇప్పుడు ఒకరి కౌగిలిలో ఒకరు. కాగల కార్యాన్ని గంధర్వులే తీర్చినట్లుగా వుంది రవీంద్రకి.

పాపం నిఖిల తన అరుపు విని తన చెంతకు వచ్చాడు అని అనుకుంది. ఆమె తన రెండు చేతులు అతని వీపుకి చుట్టు అతని కౌగిలిలో వున్నట్లు గమనించింది.

ఇద్దరిలో అలజడి మొదలు అయ్యింది. తడిసిన ఆమె శరీరం అతని శరీరం తాకిడికి అగ్ని శిలలా రగిలినట్టు అనిపించింది.

నిఖిలా ఏమంటుందో అని తప్పుకోబోయాడు, కాని ఆమె వెళ్ళ వద్దు అన్నట్లుగా వారించడంతో రవీంద్ర ఆనందానికి అవధులు లేవు.

మెల్లగా ఆమె మెడను స్పృశించాడు. కొద్దిగా దగ్గరకు వచ్చింది నిఖిల ఎత్తయిన ఆమె వక్షోజాలు తగిలేసరికి కోడెతాచులా చెలరేగేసరికి చెలరేగి పోయాడు రవీంద్ర. ఆమెను ముద్దులతో ముంచెత్తాడు. ఆమె అతని చర్యలకు ప్రతి చర్య చేస్తూనే వుంది. ఆమె మొహాన్ని రెండు చేతుల్లోకి తీసుకుని పెదవులను అందుకున్నాడు... అలా.. అలా ఒక్కరినొకరు స్పృశించుకుంటూ నేలకు ఒరిగారు. రవీంద్ర అడ్డుగా వున్న ఆమె శరీరంపై టవల్‌ను తీసి అవతలకు విసిరేసాడు. ఆమె నుంచి వచ్చె వేడి సెగలతో అతనిలో రౌద్రం మరింత ఎక్కువ అయింది. చేర కూడని ఏదో చోటికి చేరిపోయారు.

తెల్లవారింది. మత్తుగా కళ్ళు తెరిచాడు రవీంద్ర. ఎండ కళ్ళ మీదకు వచ్చి సూదులతో గుచ్చినట్లుగా వుంది. ప్రక్కన చూసాడు ఆమెకోసం. ఆమె లేదు. ఏమైందా అని ఇల్లు అంతా కలియ తిరిగాడు. పెట్టె కూడా కనిపించక పోయేసరికి వెళ్ళిపోయింది అని నిర్ధారణకు వచ్చాడు. ఆమె అడ్రసు ఎంత ఆలోచించినా గుర్తుకు రాలేదు రవీంద్రకు.

ఆమె అందించిన ఆ తీయని రాత్రిని రోజులు గడుస్తున్న తన జ్ఞాపకాల నుండి దూరం చెయ్యలేక పోయాడు.

ఆ రోజు తానే పని చేసి పదే పదే నిఖిల జ్ఞాపకం రావడంతో పనిలో నిమగ్నం కాలేక ఆఫీసు ఫైళ్ళను ముందు వేసుకుని మౌనంగా మధుర భావాలతో వుండి పోయాడు.

"హలో రవీంద్ర. ఏమిటీ ఈ మధ్య ఏదో పరధ్యానంగా వుంటున్నావు. కొంపతీసి ఏ అందమైన అమ్మాయన్నా నిన్ను చూసి నవ్వితే మనస్సు పారేసుకోలేదుగా" అంటూ ఒక్క కుదుపు కుదిపాడు తోటి ఉద్యోగి విశ్వనాథం.

వచ్చాం చీడికి గనక జరిగింది, ఆలోచిస్తున్నది



చెబితే ఇంక వదిలి పెట్టడు సరికాదా.. ఆఫీసులో వున్న ఆడవాళ్ళ గురించి ఊదర కొట్టే తన విషయం వాళ్ళకు చెప్పి పరువు తీస్తాడు అని మనస్సులో అనుకొని..

"అబ్బే.. అదేం లేదురా. వంట్లో నలతగా వుంటేను" అని అసలు మాట దాచేస్తూ అన్నాడు రవీంద్ర.

రవీంద్ర పొట్టలో పొడిచి "నాకు చెప్పకురా వయసులో వున్న వాడికి వంటి నలత అన్నాడంటే అమ్మాయి గొడవే అయ్యి వుంటుంది. ఈ వయసులో అందమైన ఆడపిల్ల సహచర్యాలు లేకపోతే ఇదిగో ఇట్లాగే వేడి నిట్టూర్పులు ఒంటరి తనం బాధలు పడాలి. అందుకనే పెళ్ళి చేసుకోరా అని ఎన్నిసార్లు చెప్పినా విన్నావా" అని ఆగి మళ్ళీ అన్నట్లు పెళ్ళి అంటే జ్ఞాపకం వచ్చింది. మొన్న ఎల్.డి.సి. మూర్తిగాడి పెళ్ళికి వెళ్ళాను. వాడి పెళ్ళాం వుందిరా వాట్ ఏ బ్యూటీ. ఫిగర్ అంటే అట్లా వుండాలి. ఎత్తయిన ఆమె పొంగులు.. మెలి తిరిగిన ఆ పొట్ట.. ఆమె ఎఱ్ఱని పెదవులు.. అబ్బ ముట్టుకుంటే కంది పోతుందేమోనంతగా ఆమె శరీరపు ఛాయ. వాడు అదృష్టవంతుడు అంటే" అని ఒక్క నిట్టూర్పు విడిచాడు విశ్వనాథం.

"అంటే నీ పెళ్ళాం అందంగా వుండదు. నీవు అదృష్టవంతుడివి కాదు అని అంటావు. నాకు మీ భార్యను చూపిస్తే ఇప్పుడు నీవు వర్ణించిన అందాలు ఆమెతో వున్నాయో లేవో చెబుతాను" విశ్వనాథాన్ని గిల్ల కొడుతూ అన్నాడు రవీంద్ర.

ఆ మాటకు ఖంగు తిన్నాడు విశ్వనాథం. "వస్తానురా నాకు పని వుంది అని మెల్లగా జారుకున్నాడు.

"వెధవా వీడి పెళ్ళాం గురించి మాట్లాడితే పని వుంది అంటూ వెళ్ళి పోయాడు. అవతలి వాళ్ళ పెళ్ళాన్ని మాత్రం వీడు చూపులతోనే ఖసి పెంచుకొంటాడు" అని మనస్సులో తిట్టుకున్నాడు రవీంద్ర.

కొన్నాళ్ళు తరువాత ఎప్పుడు శలవు పెట్టని విశ్వనాథం రెండు రోజులు ఆఫీసుకు రాకపోతే సిక్కులో వున్నట్లు తెలిసింది రవీంద్రకు.

పాపం వెళ్ళి చూసి రావాలి. ఎంతైనా ఎంత చెడ్డ సాటి ఉద్యోగి అని అనుకుని ఆఫీసు ఫైళ్ళ నుండి విశ్వనాథం అడ్రసు సేకరించి ఇంటి నెంబరు ప్రకారం తలుపు కొట్టాడు.

"ఎవ్వరు" అన్న స్త్రీ ధ్వని.... అంతలోనే తలుపు తెరిచి "ఎవ్వరు కావాలి.." వచ్చిన వ్యక్తిని చూసి పూర్తిగా అనకుండా అలా నిలబడి పోయింది.

ఇద్దరు క్షణం కాలం పాటు ఒక్కరి నొకరు చూసుకున్నారు.

"మీ పేరు నిఖిలా కదూ.. "అన్నాడు రవీంద్ర.

ఆమె సిగ్గు, భయంతో "అవును.. దయచేసి అప్పటి విషయం మావారితో తెలియనివ్వకండి" అని ఇంక ఏదో అనబోతున్నంతలో..

"ఎవ్వరు నిఖిలా వచ్చింది. అయినా నువ్వు తలుపు తీయవద్దు అని ఎన్నిసార్లు చెప్పాను." అంటు వాకిటి దగ్గరకు వచ్చి" నువ్వా రవీంద్ర ఏమిటి ఇలా వచ్చావు అయినా అడ్రసు ఎలా తెలిసింది" అని భార్య వంక చూసి, లోపలికి పో అన్నట్లు కళ్ళు ఉరిమాడు.

విశ్వనాథం ప్రవర్తన.. మాటలు బట్టీ తాను ఇంటికి రావడం నేరుగా వాళ్ళ భార్య నిఖి
మాట్లాడ్డం ఇష్టం లేనట్లు గమనించి ఒక్క ని
పాటు కూర్చుని తిరుగు ముఖం పట్టాడు.

"రాస్కెల్ కనిపించిన ప్రతి ఆడదానికి చూపును పులిమి నవ్వుకుంటాడు. పాపం
రాత్రి వాడి భార్య నిఖిలకు నాకు జరిగింది
కల్లు తాగిన కోతిలా...పూర్ ఫెలో"అని మన
నవ్వుకున్నాడు.

# కవితాలహరి



## గాలిని ఆహ్వానించు

గాలి నన్ను ఊహల్లో ఉక్కిరి బిక్కిరి చేస్తుంది
ఉండచుట్టి ఆకాశంలోకి ఊదేస్తుంది
కంటి కెమేరాతో ప్రకృతి చిత్రాల్ని గీయిస్తుంది
గాలి నన్ను బెలూన్‌ని చేస్తుంది
ఏ ఉత్తర దిక్కు వార్తో
నా చెవుల్లో ఊదేసి కడుపుబ్బ నవ్విస్తుంది
కాస్తంత ఖాళీ దొరికితే
గాలి నా ఊపిరి తిత్తుల్లోకి దూరి
సాగర సంగీతాలు పలికిస్తుంది

నిజమే
ప్రపంచమంతా తిరిగి
గాలిని పోగు చేయడం చాతృతే
కాదనను
రోడ్ల మీద దృశ్యాల్ని ఏరుకుంటున్న నన్ను
చిత్రంగా ఈగాలి పర్వతాల మీదకి విసిరేస్తోంది
ఆకాశంలో విరిసే ఇంద్ర నీలం పువ్వు
సువాసనలతో
నా ముక్కు పుటాల్ని నింపేస్తోంది
నా కళ్ళముందు పచ్చ పచ్చని ఆకుల్ని పోగేసి
ఎగరేసి ఆడుకుంటోంది
పిచ్చి పిల్లలా నా ముందు గంతులేస్తోంది

ఓరి పిచ్చి సన్యాసీ
గాలం వేసి నువ్వు ఒడుపుగా చేపల్ని పట్టొచ్చు
ఎర చూపించి ఏ ఆడదాన్నో అన్యాయం
చెయ్యొచ్చు
కత్తో క్రరో చూపించి నడిరోడ్డు మీదే
నిలువు దోపిడీలూ చేయొచ్చు
కానీ నువ్వు సుడిగాలి నెదుర్కోలేవు
తుఫానుని బంధించలేవు
రివ్వున వీస్తూ తెల్లవారు ఝామునే వచ్చి
గిలిగింతలు పెట్టే చల్లగాలిని నువ్వు ముట్టుకోలేవు
కనిపించకుండా నిన్నల్లరి పెడుతూ
వినిపించకుండా వినిపించే శబ్దాల్ని మోసుకొచ్చే
గాలిని
నువ్వొక్కసారైనా ఒళ్ళో కూర్చోపెట్టు కోలేవు
కబుర్లు చెప్పి బుజ్జగించలేవు

ఏవాడైనా వీలుచూసుకొని ఒక్కడివీ
ఏ ఎత్తయినా కొండ శిఖరం మీదికో పోయి
అక్కడ గాలి నీ చెవుల్ని చూసుక
విన్పిస్తుంది
నీ ముంగురుల్ని సవరిస్తూ వయ్యారాలు పోతుం
నీ వళ్ళో కొండ మల్లెలు గుమ్మరిస్తుంది
పొలాల్నించీ గులాబి తోటల్లోంచీ
తియ్యని తేనె సొనల్ని మోసుకొచ్చి
నీ ముఖానికి పూస్తుంది
గాలినీ నరాలకి యవ్వనాన్నిస్తుంది
అందుకే గాలాడని గదిలో నీకు ఉక్కపో
సహజం
గాలి నిన్ను తట్టి లేపలేక పోయిన రోజు
దీర్ఘ నిద్రలో నువ్వు వొరిగి పోవడం
నువ్వీనాడు బ్రతికున్నంత నిజం
కిటికీల్ని మూసుకొని
గాలి లేని ఒంటరితనంలో
నీ మనస్సునలా ఉరి తీసుకునే కంటే
తలుపులు బార్లా తీసి గాలిని ఆహ్వానించు
స్నేహాన్ని ఆహ్వానించు
మహాజన సైన్యంలో కలిసి పోవడం గ
ఆలోచించు
ఆనాటి నుంచీ నీ కళ్ళల్లో
పచ్చదనం ప్రవహిస్తూ వుంటుంది
ఆకుల పసితనం నీ ముఖంలో
చిందులేస్తూ వుంటుంది.

డా. సుమన